# దేశవ్యాప్తంగా 51 వేల మంది యువతీయువకులకు నియామకపత్రాలు అందజేత

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** యువతకు ఉద్యోగాల కల్పన కోసం దేశవా ్యప్తంగా నేడు 51 వేల మంది మందికి రోజ్‌గార్ మేళాల్లో భాగంగా నియామకపత్రాలు అందుకుంటున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం భారతీయ విద్యా భవన్‌లో జరిగిన రోజ్‌గార్ మేళాలో ఆయన కొంత మంది యువతకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చిన సందర్భంగా ప్రసంగించారు. పది కేంద్ర ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన ఉద్యోగాలకు నియామక పత్రాలను అందజేస్తున్నామని నేటితో ఇప్పటి వరకు 8.5 లక్షల మంది యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వంలోని వివిధ ఉద్యోగాలకు సంబంధించి అపాయింట్‌మెంట్ ఆర ్డర్లు ఇవ్వడం జరిగిందని మంత్రి వివరించారు. 2022, అక్టోబరు 12వ తేదీన దీపావళి రోజున ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రోజ్‌గార్ మేళాను ప్రారంభించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదొక నిరంతర ప్రక్రియని 12 లక్షల ఉద్యోగాలు టార్గెట్‌గా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ముందకు వెళుతున్నదని, మోదీ 3వ సారి అధికారంలోకి వచ్చిన తరువాత ఇది మొదటి రోజ్‌గార్ మేళా అన్నారు. సికింద్రాబాద్ వేదికగా 155 మంది యువతీయువకులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు మంత్రి అందజేశారు. ఇందులో పోస్టల్, ఎయిమ్స్, ఎయిర్‌పోర్ట్, టాక్సెస్, ఎఫ్‌సిఐ, ఎన్‌టిపిసి, రైల్వేస్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తదితర సంస్థలకు చెందిన ఉద్యోగులు ఉన్నారని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రైవేటు రంగంలో భారీ సంఖ్యలో ఉద్యోగాల కల్పన కోసం కేంద్రం అవసరమైన చర్యలు తీసుకుంటుందని, ఇవే కాకుండా స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా యువతలోని పారిశ్రామిక నైపుణ్యాన్ని వెలికితీస్తూ వారి ఉపాధి కోసం వెతికే స్థితి నుంచి ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత ్వం కృషి చేస్తున్నదన్నారు. సర్వజన హితాయ సర్వజన సుఖాయ అనే నినాదంతో ఇప్పుడు మనం తీసుకునే నిర్ణయాలు వచ్చే 1000 ఏళ్ళకు అవసరమైన బాటలు వేస్తాయనేది మోదీ ఆలోచనన్నారు. అందుకే 2047 నాటికి నిర్ధేశించుకున్న వికసిత్ భారత్ లక్ష్యాలను చెరుకునే లక్ష్యంతో జరుగుతున్న ఈ ప్రయత్నంలో ప్రజలందరూ సహకారం అందించాలని ఆయన కోరారు.



## విమాన టికెట్ల ధరలను నియంత్రించండి

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకి సిపిఐ నారాయణ లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** విమాన టికెట్ల ధరల ను నియంత్రించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ లేఖ రాశారు. విమాన ప్రయాణీకులను విమాన సంస్థలు దోచుకుంటు న్నాయని మండి పడ్డారు. ప్రభుత్వం నుంచి మౌలిక సదుపాయాలు పొందుతున్న ప్రైవేటు విమానయాన సంస్థలు అడ్డగోలుగా టికెట్ రేట్లు పెం చుతూ దోపిడీ చేస్తున్నాయని నారాయణ మండిపడ్డారు. భారత దేశ నేపథ్యాన్ని దృష్టిలోపెట్టుకొని విమాన టికెట్ ధరలు నిర్ణ యించాలన్నారు. విమానయాన సంస్థల టికెట్ల ధరలను నియంత్రించకపోతే అది కేంద్ర ప్రభుత్వ వైఫల్యం అవుతుందన్నారు.

## నవంబర్ 1 నుంచి టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచడమే లక్ష్యంగా స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. నవంబర్ 1 నుంచి స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏ రోజు ఏ సబ్జెక్టు అనే అంశాలను షెడ్యూల్‌ను జారీ చేశారు. స్పెషల్ క్లాసులను సాయంత్రం 4.15 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 45 నిమిషాలపాటు కొనసాగించనున్నారు. విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచడమే లక్ష్యంగా ఈ స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు.

## విద్యుత్ సబ్సిడీగా రూ.11,499 కోట్లు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ వర్గాల వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో అందుకు గానుపంపిణీ సంస్థలకు సబ్సిడీ కింద 11,499 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ సబ్సిడీ మొత్తాన్ని దశల వారీగా ప్రభుత్వం విడుదల చేయనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌కు ప్రభుత్వం ప్రతిపాదనలు సమర్పించింది. ఈ మొత్తంలో గృహ జ్యోతి పథకంలో భాగంగా నెలకు 200 యనిట్ల ఉచిత విద్యుత్ నిమిత్తం సబ్సిడీ కింద 1,699.45 కోట్ల రూపాయలు, వ్యవసాయం, ఇతర వర్గాల వారికి ఇచ్చే ఉచిత విద్యుత్‌కు 9,800.07 కోట్ల రూపాయలు భరించనున్నట్లు ప్రభుత్వం రెగ్యులేటరీ కమిషన్‌కు సమర్పించిన నివేదికలో పేర్కొంది.



## మూసివేసిన బాబ్లీగేట్లు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** శ్రీరామ సాగర్ ఎగువన గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను కేంద్ర జలసంఘం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమక్షంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మూసివేశారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రతి యేటా వానకాలం జూలై 1వ తేదీ నుంచి గేట్లను ఎత్తి వుంచి అక్టోబరు 29న గేట్లను మూసివేయడం జరుగుతుంది. ఎస్సారెస్పీ ఎస్‌టి శ్రీనివాసరావుగుప్త, నాందేడ్ ఇఇ బన్‌సోడ్, సిడబ్ల్యుసి ఇఇ వెంకటేశ్వర్లు, ఎస్సారెస్పీ ఇఇ చక్ర పాణి, డిఇఇ గణేష్ మూసివేత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సారెస్పీలో ప్రస్తుతం 1,091 ఫీట్లలో నీరు 80.501 టిఎంసిల నీరు నిలిచి వుంది. ఇందిరమ్మ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ద్వారా నాలుగువేల క్యూసెక్కులు, కాకతీయ కెనాల్ ద్వారా నాలుగు వేల క్యూసెక్కులు సరస్వతి కెనాల్‌ద్వారా 500 క్యూసెక్కులు లక్ష్మీ కెనాల్ ద్వారా 150 క్యూసెకుకకలు ఎంబి 231ఆవిరి ద్వారా 573 క్యూసెక్కులు, నీరు ఎస్సారెస్పీ నుంచి తగ్గుతున్నది. స్పిల్‌వే ద్వారా నీరు కిందికి విడుదల చేయడంలేదు. ఉమ్మడి జిల్లా కరీం నగర్‌కు వరంగల్‌కు ఎస్సారెస్పీ వరప్రదాయని అని ఈ యేడాది కూడా పేరు మరోసారి నిలబెట్టుకొంది. ఈ వానకాలం తొలిరోజుల్లో ఎల్లంపల్లి నీటిని ఎత్తి మధ్యమానేరు రిజర్వాయర్‌కు పంపింగ్ చేశారు. ఇలా చేసిన కొద్ది రోజులకే ఎస్సారెస్పీ నిండటంతో నీటిని వరదకాలువ కాకతీయ కెనాల్‌తో మధ్యమానేరు, దిగువమానేరు జలాశయాలకు నీటిని నింపారు. జూన్ 1నుంచి ఇప్పటి వరకు ఎస్సారెస్పీకి 259 టిఎంసిల వరద వచ్చింది. కాకతీయ కెనాల్ ద్వారా 31 టిఎంసిలు, వరదకాలువ ద్వారా 37టిఎంసిలు మిగిలిననీరు ఇతర కాలువలకు వదిలారు. సీజన్ ముగిసినా ఎస్సారెస్పీ గరిష్ట నీటి మట్టంతో కొనసాగుతోంది. బాబ్లీగేటు మూసి వేసి వచ్చే ఎనిమిదినెలలో వస్తున్న వరదలో 2.74 టిఎంసిలు తాగునీటికి వినియోగించుకోవాలి. వేసవిలో దాహార్తి తీర్చడానికి 060 టిఎంసిలు ఎస్సారెస్పీకి వదిలిపెట్టాలి.

## సంగారెడ్డిలో హార్ట్‌స్టంట్ తయారీ పరిశ్రమ ప్రారంభం

### వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజ్ పార్క్‌లో హార్ట్ స్టంట్లు తయారు చేసే పరిశ్రమను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో హార్ట్ స్టంట్ల తయారీ పరిశ్రమను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, శ్రీధర్‌బాబు, హార్ట్ స్టంట్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. మెడికల్ డివైజ్ పార్కుకు మరిన్ని పరిశ్రమలు రావాలనీ, మెడికల్ డివైజన ఎక్విప్‌మెంట్ తయారీలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలవాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందన్నారు. కాగా, దేశవ్యాప్తంగా 70 ఏళ్ల పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.

## బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గుంటే డ్రగ్ టెస్ట్ చేసుకోవాలి

### రాజ్యసభ ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్ సవాల్

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు ఉంటే డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలని రాజ్యసభ సభ్యుడు అనీల్ యాదవ్ సవాల్ చేశారు. గాంధీభవన్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు డ్రగ్ టెస్ట్ చేయాలని పోలీసులను కోరారు. డ్రగ్స్ బయటపడిన ప్రతిసారి వాళ్ల బయటకు వచ్చి మాట్లాడు తున్నారని పాకల రాజ్, మద్దూరి విజయ్‌ని వెనుకేసుకొని రావడ మేంటనీ కెటిఆర్‌కు సిగ్గు ఉందా అని ఆయన అన్నారు. కెటిఆర్‌కు మద్దూరి విజయ్ బినామి అని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వంలో డ్రగ్‌కేసులను ఎలా నిర్వీర్యం చేశారో ఇప్పుడు అలాజరగదని ప్రజలకు గత ప్రభుత్వం డ్రగ్స్ కేసును దారిమళ్ళించి సొమ్ము చేసుకు న్నారో తెలుసని ఆయన ఆరోపించారు. జాన్వాడాఫామ్ హౌజ్ అంటేనే వివాస్పద కేంద్రం అని ఆయన విమర్శించారు. జాన్వాడలో జరిగింది ఇంతకు దీపావళి వేడుక గృహప్రవేశమా ఈ రెండు అంశాలలోనే వారికి ఏకత్వలేకుండా పోయిందని ఆరోపించారు. డ్రగ్స్‌ను గతంలో పాఠశాల విద్యార్థల వద్దకు తీసుకెళ్ళారని ఆయన ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను మాదకద్రవ్య వినియోగ రహిత రాష్ట్రంగా చేయాలనే సంకల్పంతో ఉందని అన్నారు. బిఆర్‌ఎస్ డ్రగ్‌ను ప్రోత్సహించాలని చూస్తున్నదని ఆరోపించారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
**At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**

**O. A. No. 43 of 2024**

Between:
**M/S . YES BANK LTD.,** 2nd Floor, H.No.1-8-387, Agravanshi Plaza, HUDA Lane, S.P.Road, Secunderabad-500003.
Rep: By its Authorized Signatory
**Mr.D.Shyam Kumar Reddy, S/o. Mr.Mohan Reddy,** Aged: 40 years, Occ: Asst. Vice President-Legal,
M/S. YES Bank Ltd., R/o . Hyderabad.
..... **Applicant**

**AND**

1. **Mr. Nasarla Lingaiah,** 112, Mote, Hussainabad, Mothey Mandal Nalgonda, Telangana-508212.
2. **Mrs. Nasarla Yallamma,** H.No-112, Mote, Hussainabad, Nalgonda, Telangana -508212.

....**Defendants**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **Mr. Nasarla Lingaiah,** 112, Mote, Hussainabad, Mothey Mandal Nalgonda, Telangana-508212.
2. **Mrs. Nasarla Yallamma,** H.No-112, Mote, Hussainabad, Nalgonda, Telangana -508212.

.....**Defendants**

Please take the summons in the above **O.A.No. 43 of 2024** filed by the Applicant for Recovery of money of **Rs.86,91,433.49 (Rupees Eighty Six Lakhs Ninety One Thousand Four Hundred Thirty Three And Forty Nine Paise Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Newspaper edition daily newspaper and posted the matter to **03/12/2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **03/12/2024 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal -II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this **28th day of October, 2024.**

**(By order of the Court)**
**Sd/- Asst. Registrar**
**Debts Recovery Tribunal-II, Hyderabad**


## సొంత గూటికి మాజీ మంత్రి బాబుమోహన్

### అందోలు సెగ్మెంట్‌లో పార్టీ పటిష్టతకు ప్రణాళిక

**చౌట్కూర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** అందోలు అసెంబ్లి నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలు అందించిన మాజీ మంత్రి, ప్రముఖ హాస్య నటుడు పి బాబుమోహన్ స్వంత గూడు తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. మంగళవారం పార్టీ సభ్య త్వాన్ని బాబుమోహన్ స్వీకరించారు. అందోలు నుంచి 1998 అసెంబ్లి ఉప ఎన్నికలో టిడిపి అభ్యర్థిగా పోటీచేసి శాసన సభ మెట్టు ఎక్కారు. 1999లో మరో మారు తెలుగు దేశం అభ్యర్థిగా విజయం సాధించి రాష్ట్ర మంత్రి వర్గంలో కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2004, 2009లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2014లో జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ తరఫున పోటీచేసి ఎమ్మెల్యేగా ప్రస్తుత మంత్రి దామోదర్ రాజనర్సింహపై విజయం సాధించారు. 2018 వరకు ఎమ్మెల్యేగా పని చేసిన బాబుమోహన్ అందోలు అసెంబ్లి నుంచి బిఆర్‌ఎస్ బిఫాం ఇవ్వకపోవడంతో బిజెపిలో చేరి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఐదేళ్ల పాటు బిజెపిలో కొనసాగిన బాబుమోహన్ 2023 నవంబరులో జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి మరో మారు ఓటమి చవిచూశారు. 2023 నుంచి బాబుమోహన్ బిజెపికి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో బాబుమోహన్ టిడిపి అధినేత, ఎపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడతో ములాఖత్ అయి టిడిపి గూటికి వచ్చేలా చర్చలు చేసుకున్నారు. అందోలు నియోజకవర్గంలో టిడిపికి పూర్వవైభవం తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.



టిడిపి సభ్యత్వాన్ని స్వీకరిస్తున్న మాజీ మంత్రి బాబుమోహన్

## సింగరేణి తరహాలో బోనస్ ఇవ్వండి

### సిఎం రేవంత్‌కు ఉద్యోగ సంఘాల జెఎసి విజ్ఞప్తి



**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త :** సింగరేణి తరహాలో ప్రభుత్వానికి ఎంతో ఆదాయం తెచ్చి పెడుతున్న తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు దసరా, దీపావళికి బోనస్ ఇవ్వాలని ఉద్యోగ సంఘాల జెఏసి డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం బషీర్‌బాగ్‌లోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. అనంతరం సీఎం పేషీలో తెలంగాణ ప్రభుత్వరంగ ఉద్యోగుల జెఏసి చైర్మన్ బాల కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శి జీజీ జీవన్‌లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అనేక ప్రభుత్వరంగ సంస్థలు ఉన్నాయనీ, వీటిలో తెలంగాణలో 8 సంస్థలు ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయాన్ని సమకూర్చి పెడుతు న్నాయని చెప్పారు. ఈ ఉద్యోగులు అందరికీ సింగరేణి రీతిలో వచ్చిన లాభాల్లో బోనస్ ఇస్తే ఉద్యోగులు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పేర్కొన్నారు. బోనస్ ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు మరింత ప్రోత్సాహకంగా పని చేస్తారనీ, ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా జెఏసి చైర్మన్ బాల కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శి జీజీ జీవన్ విజ్ఞప్తి చేశారు.


## హుస్నాబాద్‌లో బాలికపై సామూహిక అత్యాచారం

### పోలీసులకు ఫిర్యాదు..

### పోక్సో చట్టం కింద కేసు నమోదు

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** హుస్నా బాద్ పట్టణ కేంద్రంలో సోమవారంరాత్రి గ్యాంగ్ రేప్ జరిగిన విషయం మంగళవారం వెలుగులోకి వచ్చిం ది. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని ఒక కాలనీకి చెందిన మైనర్ బాలికను అదే కాలనీకి చెందిన ముగ్గురు యువ కులు సామూహికంగా అత్యాచారానికి పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. అయితే ఆ మైనర్ బాలిక రాత్రి ఏడు గంటల వరకు ఇంటిముందు ఆడుకుంటుండగా వారి తల్లి ఇంట్లో ఉండ డంతో అమ్మాయిని బలవంతంగా ఎత్తుకెళ్లి అత్యాచారంచేసి రాత్రి 11 గంటలకు ఒదిలేసినట్లు తెలుస్తోంది. అయితే ఇంటికి చేరుకున్న అమ్మాయి తల్లికి విషయం చెప్పు కోవడంతో హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయ గా వారిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపిచినట్లు అందిన సమాచారం మేరకు తెలిసింది. గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన వారిలో సైతం ఒక మైనర్ బాలుడు ఉన్నట్లు తెలుస్తోంది.

## నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేసిన మాజీ సబ్‌రిజిస్ట్రార్ అరెస్టు



ప్రస్తుత సికిందరాబాద్ సబ్‌రిజిస్ట్రార్ జ్యోతి

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), అక్టోబరు 29, ప్రభాతవార్త:** గతంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన జ్యోతి జీడిమెట్ల సుభాష్ నగర్‌కు చెందిన నకిలీ డాక్యుమెంట్లను పరిశీ లించకుండా రిజిస్ట్రేషన్ చేసిన నేరానికి మంగళ వారం జీడిమెట్ల పోలీసులు అరెస్టుచేసి రిమాం డ్‌కు తరలించారు. నగరంలోని ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెంద్యాల సురేశ్ చెందిన స్థలం సుభాష్‌నగర్ వెంకటాద్రినగర్‌లో వుంది. దీనికి సంబందించిన యజమాని చని పోయాడని నకిలీ డెత్‌సర్టిఫికెట్, నకిలీ ఆధార్‌లతో పాటు కావాల్సి న అన్ని పత్రాలను నకిలీవి సృష్టించి కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పద్మజారెడ్డి ఆలియాస్ పద్మక్క తన చెల్లెలు పేరుపై పక్కా రిజిస్ట్రేషన్ చేయిం చుకుంది. ప్రస్తుతం సికిందరాబాద్ సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న జ్యోతి 2023 ఫిబ్రవరిలో కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న సమయంలో రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించారు. జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ మంగళవారం మేడ్చల్ కోర్టులకు తరలించగా ఆమెకు కోర్టు రిమాండ్‌కు తరలించి నట్లు తెలిసింది. కేసుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. కుత్బు ల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ 2023 ఫిబ్రవరిలో సుభాష్‌నగర్‌కు చెందిన ఖాలీస్థలంపై కన్నేసిన టిఆర్‌ఎస్ నాయకురాలు పద్మజారెడ్డి ఆలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్కగా పేరుతో స్థానిక జీడిమెట్ల సుభాష్‌నగర్ వెంకటాద్రినగర్‌లో గల 200 గజాలఖాలీస్థలానికి సంబందించి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తన చెల్లెలు పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకుంది. ఈ తతంగంలో సబ్‌రిజిస్ట్రార్ జ్యోతిని కూడా భాగస్వామిని చేసింది. సుభాష్‌నగర్‌లోని నకిలీ డాక్యుమెంట్లను, నకిలీ ఆధార్ కార్డులను సృష్టించి పకడ్బందీగా తన వారిపేరిమీద రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు నిజమైన స్థల యజమాని లెంద్యాల సురేశ్ ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-11-24) గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL8848821, 8902455, 9094156, 9159040, 9158964. హుస్నాబాద్ - అక్కన్నపేట చౌరస్తా; P59MSGL8989586, 9045535, 9084640, 9128404, 9140769. కొత్తగూడెం-మధుర బస్తీ; PEJ5SGL8892908, 8995788. మంచిర్యాల-హైదరాబాద్ రోడ్; P544SGL9006658, 9010898, 9086211, 9113538, 9145584. నల్గొండ; P558SGL8847793, 8891984, 8906643, 8915053, 8926130, 8941161, 8987621, 9154281. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL8917556, 8914337, 8987883, 9024463, 9060105, 9138877. వరంగల్ - సుబేదారి; PB55SGL8889629, 8916609, 9048626. (13-11-24) భద్రాచలం - ఆర్‌టీసి బస్ స్టాండ్; PEK5SGL8986778, 8999392, 8997616, 8995303, 9050135, 9050807, 9125887. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL8198989, 8915090, 8964020, 8994747, 9010579, 9022157, 9025976, 9071046, 9076597, 9088215, 9116916, 9130378. మెదక్ - టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్; P92HSGL8864097, 8881734, 8896385, 8916034, 8944236, 9062659, 9130064. సంగారెడ్డి; P4D3SGL9044575. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL8883434, 8892161, 8896684, 8946679, 8989925, 9013805, 9023155, 9036039, 9045570, 9058330, 9117474, 9158382, 9157259, 9156582. (14-11-24) ఆర్మూర్ - అంబేద్కర్ చౌరస్తా; PB56SGL8852249, 8881482, 8976150, 9038152, 9075291, 9102731, 9107009. చౌటుప్పల్-మార్కెట్ ఏరియా; PCW3SGL8890386, 8905899, 8919670, 8989323, 9085398. గద్వాల్-రాజీవ్ మార్గ్; PCW4SGL8865750, 8888546, 9035341, 9057070, 9086308, 9129538, 9143832, 9154435. ఇబ్రహీంపట్నం; P19WSGL8995556, 9044710, 9087389, 9157773. జనగాం-బాలాజీ నగర్; PCW7SGL8863476, 8969606, 9021616, 9145677. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; P71MSGL8906926, 9007779, 9018517, 9032554, 9074280, 9086813, 9157274. నర్సంపేట-జై శ్రీ థియేటర్; PCX3SGL8916178, 8959659, 8963770, 8976637, 9006530, 9153909. (15-11-24) ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PEK4SGL8881625, 8891537, 8907353, 8928272, 8965723, 9023859, 9086626, 9102437. భువనగిరి - హైదరాబాద్ రోడ్; P93HSGL8869381, 8930394, 8943955, 9062950. జగిత్యాల - ధర్మపురి రోడ్; PCW6SGL9104126. కోరుట్ల; PV44SGL8914128, 9127368. సత్తుపల్లి - సూపర్ మార్కెట్; PCX8SGL8866398, 8863082, 8881543, 8900682, 9035113, 9039845, 9115358. (18-11-24) బాన్సువాడ-బస్ స్టాండ్; PCV9SGL8849494, 8881376. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; P96USGL8864851, 8865214, 8875858, 8879901, 8891958, 8905708, 8929075, 8963866, 8978888, 9005513, 9023236. మణుగూరు - అశోక్ నగర్; PCX1SGL8890375, 8953537, 8989145, 9129935. నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL8851032, 8863687, 8869115, 8883122, 8943868, 8995931, 9035780, 9061640, 9073346, 9088407, 9132780, 9144992, 9153838, 9157601, 9151451. (19-11-24) కరీంనగర్ - సివిఆర్ఎన్ రోడ్; P565SGL8881700, 8905793, 8918661, 8925758, 8966471, 9020096, 9024931, 9155541. ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 8846400, 8850109, 8892119, 8902496, 8955041, 8963462, 8972951, 9039869, 9049677, 9084493. మిర్యాలగూడ; P7B7SGL8849467, 8863112, 8900486, 8916870, 8915129, 8941756, 8955729, 8956265, 9047519, 9071404, 9072601, 9090139, 9156728. నాగర్‌కర్నూల్; P21DSGL8988803, 9007277, 9020422, 9074922, 9070195, 9070589, 9099607, 9115148, 9132093, 9143933. నిజమాబాద్- కపిల హోటల్ రోడ్; PB94SGL8871846, 8926683, 8939909, 8990881, 9118451, 9130045, 9144824. సదాశివపేట - రాచయ్య నగర్; PCX6SGL8513007, 8905177, 9134657, 9151547. సిద్దిపేట - మెదక్ రోడ్; PGM8SGL8863421, 8884479, 8878517, 8901095, 8916462, 8965118, 8965370, 9023116, 9034738, 9142866, 9152134. (20-11-24) భోదన్ - నాందేడ్ మెయిన్ రోడ్; P90HSGL8838113, 8871720, 8880025, 8951607, 8985356, 9012340, 9010518, 9011467, 9143873, 9155487. గోదావరిఖని-కల్యాణ్ నగర్; P6W4SGL8893737. మెట్‌పల్లి-మెయిన్ రోడ్; PEF7SGL9085145. పెద్దపల్లి - సుభాష్ నగర్; PZ33SGL8868741, 8884469, 9007209, 9022364, 9039570, 9093509, 9092470. సహదేవనగర్ - వెంకటేశ్వర కాలోనీ; PCX7SGL8779975, 8973245, 8988822, 8998029, 9057495, 9131266, 9128193. శంషాబాద్; PY30SGL8847951, 8894862, 8908933, 8953847, 8997534, 8997168, 9057636, 9143683, 9140570, 9142050, 9138663. తాండూరు - ఇందిరా చౌక్; PDA6SGL8952457, 9059864. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; P592SGL8118793, 8883166, 8929845, 8964397, 8989656, 9037377, 9105070, 9128184. (21-11-24) భూపాలపల్లి - మెయిన్ రోడ్; PZ34SGL8847949, 8957021, 8985181, 8994551, 9011591, 9013154, 9045447, 9058622, 9057968, 9084745, 9084790, 9103731, 9127480, 9140354, 9142007. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్; P86QSGL8847513, 8872133, 8903159, 8951691, 8990019, 8986010, 8984883, 9000541, 9007694, 9023328, 9026478, 9032957, 9034778, 9034936, 9035246, 9057834, 9058953, 9062342, 9074541, 9072159, 9090673, 9091163, 9107088, 9107294, 9133648, 9134744, 9144156, 9139900, 9146482, 9155968, 9154697. నిజమాబాద్ - వినాయక్ నగర్; P561SGL8956929, 9031179, 9045649, 9056786, 9093234, 9092614, 9101799, 9101702, 9127953. పటాన్‌చెరు; PY29SGL8739795, 8929423, 9151952. వరంగల్- స్టేషన్ రోడ్; P04ISGL9064856, 9114239. ఇల్లందు-బుగ్గవాగు; PGC4SGL8853913, 8868621, 8881239, 8917603, 8924966, 8987890, 9038048, 9072202. జాహిరాబాద్ - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PER4SGL8985770, 9092587, 9102758.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

